# లైంగిక జ్ఞానం కనీస అవసరం

## డాక్టర్ సుధాకర్ కృష్ణమూర్తి ★ 'సెక్స్ ఈజ్ నాట్ ఫోర్ లెటర్ వర్డ్' పుస్తకం విడుదల

హైదరాబాద్, జూన్ 1 (న్యూస్‌టుడే): యుక్త వయసు వచ్చిన పిల్లలకు లైంగిక విజ్ఞానం తెలియజేయటం తల్లిదండ్రుల కనీస బాధ్యతగా డాక్టర్ సుధాకర్ కృష్ణమూర్తి సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజానికి అది చాలా అవసరమని పేర్కొన్నారు. తను రచించిన 'సెక్స్ ఈజ్ నాట్ ఫోర్ లెటర్ వర్డ్' అనే లైంగిక విజ్ఞాన పుస్తకాన్ని శుక్రవారం రాత్రి ఆయన పంజాగుట్టలోని ఒడిస్సీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పుస్తకానికి ప్రసిద్ధ రచయిత కుశ్వంత్‌సింగ్ నుంచి వచ్చిన ప్రశంస గొప్ప వరంగా తెలిపారు. ఊహ తెలియని వయసులో సెక్స్ అంటే ఏమిటో తెలుసుకోవాలన్న కుతూహలం వారు గాడితప్పటానికి కారణంగా తెలిపారు. ఇటీవల కాలంలో పెరిగిన మీడియా ప్రభావం ఇందుకు కారణంగా పేర్కొన్నారు. వయసుతోపాటు పిల్లల్లో వచ్చే శారీరక మార్పులను వారికి తెలియజేయాలన్నారు. ఆరోగ్యకరమైన శృంగారం, చక్కని ఆహారపు అలవాట్లను ఈ పుస్తకంలో వివరించినట్లు చెప్పారు. స్త్రీ, పురుషుల్లో లైంగికజ్ఞానం లోపించడం వల్ల తలెత్తే సమస్యలను వివరించారు. వ్యక్తిగత సమస్యగా కనిపించే హెచ్.ఐ.వి. సమాజంపై ఎంతటి ప్రభావం చూపుతుందో ప్రత్యక్షంగా చూస్తున్నామని చెప్పారు. నగర జీవనంలో పెరుగుతున్న ఒత్తిడి, డిప్రెషన్, బీపీ తదితర వ్యాధులతో లైంగిక పటుత్వం దెబ్బతింటుందని చెప్పారు. లైంగిక సంబంధ సమస్యలతో బాధపడే 40-70 సంవత్సరాల మధ్య వయస్కుల్లో 52 శాతం మంది భారతీయులే ఉన్నారని హెచ్చరించారు. ఈ సమస్యల పరిష్కారానికి అందుబాటులోకి వచ్చిన ఆధునిక పరిజ్ఞానం గురించి 'వీడియో క్లిప్పింగ్'ల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అజయ్‌గాంధి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న సుధాకర్ కృష్ణమూర్తి